విమర్శ

# నగ్నదృశ్యాలు

"శ్రీ వాత్సవ"

"నగ్నదృశ్యాలు" చిత్రించిన శిల్పి జగమెరిగిన జర్నలిష్టు—తెనుగు పత్రికలకి కొత్తతీరులు తీర్చిన కళాబ్రహ్మ శ్రీ యస్. జి. ఆచార్య, ఇందులో సన్నివేశాలన్నీ "కబుర్ల పోగు" కలంకారీ అద్దకాలు; బహు ముఖమైన మన నిత్యజీవనంమీదా కళాప్రతిబింబాలు; వ్యంగ్యపరామర్శలు; యదార్థ కథానికలు. అందుకే యీ రచనల్లో ఎక్కడ చూచినా జాలీ, చక్కిలిగింతా, మదుపూ మందలింపూ, వెక్కిరింతా విజ్ఞానమూ హాస్యమూ ఆదర్శమూ, శైలీ—సత్కార్మా అవినాభావసంబంధంతో అల్లుకొనివున్నట్టు కనిపిస్తాయి. వీటివెనుక అంతర్వాహినిగా ప్రకృతికృపణమైన ఒక జాలిగుండె ప్రతిధ్వనిస్తూ చదువరిని సంబోధిస్తోంది. సంబోధించినంతమాత్రంచేత కళను ప్రచారకసాధనగా కలుషితం చెయ్యలేదు. ఒక ఉత్తమ లక్ష్యంతో, ఒక ఉన్నతాదర్శంతో యథార్థ జీవన్నంలో "నగ్నదృశ్యాలు" చూపించి—"ఏమంటారు ? దీనికి" అని రచయిత చురకవేస్తున్నాడు: పాఠకుల్ని ముందంజ వెయ్యమని ములుకోలతో పొడుస్తున్నాడు.

"సూక్ష్మాంశాలతోనే సమాజంలో సంస్కరణ విప్లవాలు" తేవచ్చుననే తనమున్నడి రచయిత—అన్నిరచనల్లోనూ నిరూపించినాడు. అందుకే క్షణికమైన పత్రికా రచనలకి పైతం — ఈగ్రంధంలో శాశ్వతమైన సాహిత్యసిద్ధి కలిగింది.

ఈ "నగ్నదృశ్యాల"తో తొమ్మిది రచనల్లూ వచ్చుత్నాలే: కాగితమూ, అచ్చూ ప్రియమైన యీ యుద్ధకాలంలో—ఈ తొమ్మిది రచనలూ చేతికాగితంమీద ముచ్చటగా ముద్రించి అంత తక్కువ ధరకే యివ్వడం "అమూల్యం"

[ప్రతులకు : చిత్రాంగి కార్యాలయం, 156 బ్రాడ్వే మద్రాసుకు 0—7—0 పోస్టు

కార్డు కథలు

# ఎవరు ?

శ్రీ బి. వి. వి. ఆర్. సుబ్బారావు.

అతడు గులాబీ పుష్పాల్తో యిల్లుచేరాడు. ప్రేయసి యింట్లో కనిపించలేదు. దొడ్లో నూతిదగ్గరకు వెళ్ళి చూడబోయాడు. దొడ్డి తలుపులు రెండూ వేసివున్నై — మాటలు: "మిమ్మల్ని ఎప్పటికీ మరచిపోలేమన్నారండీ ?"

అది అతనికి అపరిచితకంఠం. "అపును పాపం ఒక్క కంచాన్ని తిని ఒక మంచాన్ని పడుకొనేవాళ్ళం." అది అతని ప్రేయసి కంఠం.

"రేపు మీవారు లేనిసమయంలో వస్తా మన్నారండీ"

"ఐతే, రేపు మధ్యాన్నం 3 గంటలకు రమ్మనమను"

ఆమాటలు విన్నాడు—

తన ప్రేయసి మోసం అర్థమయింది. కులట, పతిత, వ్యభిచారి అవి ఎన్నోతిట్టింది మందేగుండె. — ప్రేయసిని చంపాలను కొన్నాడు.... రేపు వాడెవడో చూచి మరీ చేద్దామూమని అనుకొన్నాడు—........

ఆ మర్నాడు తలనొప్పి సాకుచెప్పి ఆఫీసు నుండి మూడున్నరకే యిల్లుచేరాడు అతడు. పడకగదిలో మాటలు విన్నాడు. — కోపం అంచుల్నిదాటింది. తలుపుతట్టాడు. భార్య తలుపుతెరచింది, మొరటుగా తోసుకొని లోపలదూరాడు. కాని లోపల మరొకస్త్రీ ! ఆశ్చర్యం !! అవమానం, విచారం ఆవరించాయి అతన్ని. అకారణంగా అనుమానం. అని వీధిలోకి పోయాడు నిశ్శబ్దంగా.

.....................

ఆరాత్రి పడకగదిలో—

"అకారణంగా అనుమానించా క్షమించాలి !!"

"చాల్లెండి ! అలా క్షమించు అని మీరు అనవచ్చా."

"ఎవరామె" అతను అన్నాడు.

"మా స్నేహితురాలే, ఒక ఘోషాస్త్రీ. మగవారు లేనప్పుడు వస్తానని కబురుచేసింది నిన్న."

"ఏదీ ఒక ముద్దు."

---

# ఆశాభంగం

శ్రీ ఆనంద్.

వాళ్ల అమ్మను ఎప్పుడూ కథలు చెప్పమని పోరుపెట్టుండేవాడు రామం. చావడిలోం... వాళ్ళమ్మ చీదరింపు విని "రావోయ్ రామం నేను చెప్తా నీకో మంచి కథ" అన్నారు మాష్టారు. ఈ మాటవిని ఒక్క ...గులో మాష్టారుగారి దగ్గరకొచ్చేడెంతో ఉత్సాహంతో. "ఇదిగో నీలాగే అల్లావుద్దీన్ అన్న అబ్బాయి ఎప్పుడూ వాళ్ళ అమ్మను పోరుపెట్టుండేవాడు. ఆ కథ చెప్తా విను" అని ఉపోద్ఘాతం ప్రారంభించి "అల్లాఉద్దీను చిత్రదీపము" కథ చెప్పడం మొదలు పెట్టేరు. మధ్యలో రామం "అయితే మాష్టారుగారు, అల్లావుద్దీన్‌కి ఏమీ తినడానికి దొరక్కపోతే ఆ వుంగరాన్ని నేలకేసిరాస్తే రాక్షసి ప్రత్యక్షమయేడు గదా, మరి నేనూ అలాగు ఆకలితో ఉన్నప్పుడు ఉంగరాని... ?"

"ఓ ! నీకూ ఓ దొంగమామ ఉండి నిన్ను అల్లావుద్దీన్‌లా చీకటికొట్లో పెట్తే తప్పకుండా ఒస్తాడు" అన్నారు. వెంటనే—తను అల్లరిచేసి నప్పుడు మామ తన్ను చీకటికొట్లో పెట్టడం జ్ఞాపకానికి ఒచ్చింది రామానికి. సరే అని తల ఊపేడానందంగా.

మర్నాడు మాష్టరుగారు వచ్చేరు "మీరెప్పుడూ అబద్ధమ్మే ఆడుతుంటారండీ" అన్నాడు రామం మాష్టారుగార్కి వైపు చిరాకుతో చూస్తూ.

"ఏం ?"

"మీ మాటలువిని నిన్న నా వుంగరం బాయిమీద తెగ రగతీసేను. ఎవ్వడూ ప్రత్యక్షం కాలేదు. పైగా నా ఉంగరం అరిగిపోయింది చూడండి" అంటూ వుంగరాన్ని చూపించేడు రామం.